
సుచిత్ర ప్రగతిప్రైడ్‌లో అమ్మవారి పూజలో పాల్గొన్న మహిళలు


కొంపల్లిలో జరిగిన పూజలో ఎమ్మెల్యే వివేకానంద్


మహానవమి వేడుకల్లో పాల్గొన్న నిజాంపేట్ కార్పొరేటర్ కొలన్ తేజ


నిజాంపేట్‌లో జరిగిన చండీ హోమంలో పాల్గొన్న భక్తులు

అమ్మవారి దర్శనం.. ఉప్పొంగిన భక్తిభావం

కుత్బుల్లాపూర్: దేవీశరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం పలు అమ్మవార్ల ఆలయాలు, మండపాల్లో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవార్లను మంగళ చండీ, మహిషాసుర మర్దిని అవతారాల్లో అలంకరించగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో చండీ హోమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.


పేట్‌బషీరాబాద్ కట్టమైసమ్మ ఆలయ పూజలో ఆలయ కమిటీ చైర్మన్ వివేకరెడ్డి, శైలజ దంపతులు


రావినారాయణరెడ్డినగర్ వెస్ట్‌లో అమ్మవారి పూజలో పాల్గొన్న భక్తులు


కుంకుమార్చనలో పాల్గొన్న దూలపల్లి వాసులు


గణేశ్‌నగర్‌లో జరిగిన పూజలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్


బాచుపల్లి కేటీఆర్ కాలనీలో అమ్మవారికి నైవేద్యంగా సమర్పించిన 108 ప్రసాదాలు


బాచుపల్లి కేటీఆర్ కాలనీలో మహిషాసురమర్దిని అవతారంలో అమ్మవారు

భవన నిర్మాణ కార్మికుల నిరసన



జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట అడ్డా వద్ద భవన నిర్మాణ కార్మికులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఏసురత్నం, నియోజక వర్గ కార్యదర్శి ఉమా మహేష్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. జగద్గిరిగుట్ట భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 40 సంవత్సరాలుగా చివరి బస్టాప్ వద్ద అడ్డా ఏర్పాటు చేసుకొని పని చేస్తున్నామని తెలిపారు. వివిధ కారణాలతో హెచ్ఎంటీ ఖాళీ స్థలంలో అడ్డాగా ఏర్పర్చుకున్న స్థలాన్ని అమల బ్లూ క్రాస్ సొసైటీకి కేటాయించడం సరికాదన్నారు. ఎవ్వరికీ సమాచారం ఇవ్వకుండా జాతీయ జెండా, కార్మిక జెండాను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమకు స్థలం కేటాయించిన తర్వాతనే ఇతరులకు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్, హరినాథ్, దుర్గయ్య, బాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రవి, రాము, నాయకులు సామెల్, యాదగిరి, సోమయ్య, వెంకన్న, సైదులు, కరుణాకర్, అంజి, మధు పాల్గొన్నారు.

అమ్మవారికి వెండి ఆభరణాల అందజేత



జగద్గిరిగుట్ట: ఆలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. జగద్గిరిగుట్ట కొండపై వెలసిన లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పద్మావతి అమ్మవారు, ఆలివేలు మంగ అమ్మవార్లకు రూ.2 లక్షల విలువగల వెండి కిరిటాలను అందజేశారు. అమ్మవార్లకు కానుకలను చెల్లించుకోవాలనే మొక్కును నవరాత్రుల సందర్భంగా చెల్లించుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కొలుకుల జైహింద్, దేవస్థానం ఈవో కృష్ణమాచార్యులు. డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్. మల్లేష్ గౌడ్, పాపయ్య గౌడ్, విఠల్ ముదిరాజ్, నరసింహారెడ్డి, తోక యాదగిరి, సాయిలు యాదవ్, సత్య రాజు, గూడా సంతోష్ పాల్గొన్నారు.

ఆలయాలు ఆధ్యాత్మిక నిలయాలు



రంగారెడ్డినగర్: ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జయరామ్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి ఇందిరా గాంధీ నగర్‌లో నల్ల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా శుక్రవారం ఆలయ ప్రధాన ద్వారం పూజా కార్యక్రమం జరిగింది. ధాతలు ఆదర్శనగర్‌కు చెందిన రామకృష్ణ, గోపీలతో కలిసి జయరామ్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రవీందర్ గుప్తా, గోపాల్, శంకర్, ఆంజనేయులు, నర్సింగ్, బాగేశ్, వెంకట్, రాజేష్ పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు. – కుత్బుల్లాపూర్

సీఐగా బాధ్యతల స్వీకరణ



జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సీఐగా కె.నర్సింహ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా పని చేస్తున్న క్రాంతికుమార్ మియాపూర్ పీఎస్‌కు బదిలీ అయ్యారు. కాగా ఆయన స్థానంలో మేడ్చల్ జోన్ సీసీఎస్‌లో పని చేస్తున్న నర్సింహ ఇక్కడికు బదిలీ అయ్యారు.